సాక్షి
బాపట్ల
ఆదివారం । 12 । మార్చి । 2023



గవర్నర్‌తో 'హక్కుల' కమిషన్

పెదకాకాని: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మానవ హక్కుల కమిషన్ చైర్మన్ సీతారామమూర్తి, సభ్యులు సుబ్రహ్మణ్యం, డాక్టర్ శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో శని వారం క్వింటాల్ నిమ్మకాయలు కనిష్ట ధర రూ.6000, గరిష్ట ధర రూ.9000, మోడల్ ధర రూ.7500 వరకు పలికింది.



సజ్జలను కలిసిన మిర్చియార్డు చైర్మన్

పట్నంబజారు(గుంటూరు): మిర్చియార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ముస్తఫాతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- రేపు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలకు ఎన్నికలు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికార యంత్రాంగం
- రెండు స్థానాల బరిలో 30 మంది అభ్యర్థులు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 28,179 మంది అభ్యర్థులు
- 13 మండలాల పరిధిలో 40 పోలింగ్ బూత్‌లు
- 270 మంది పోలింగ్ సిబ్బంది, 694 మంది పోలీస్ బలగాలు



సిద్ధం చేసిన బ్యాలెట్ బాక్స్‌లు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: తూర్పు రాయలసీమ (ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు) ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాల ఎన్నికలకు వేళ అయ్యింది. ఎన్నికలకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 13న (సోమవారం) పోలింగ్ జరగనుంది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 4 గంటల సమయానికి క్యూలో ఉన్న ఓటర్లు అందరూ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను చీరాలలోని మున్సిపల్ హైస్కూల్‌కు తరలించి ఆ తర్వాత వాటిని చిత్తూరుకు పంపుతారు. బాపట్ల జిల్లా పరిధిలో చీరాల, పర్చూరు, అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల పరిధిలో ఉన్నాయి. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో పట్టభద్రుల స్థానాలకు సంబంధించి 27 పోలింగ్ బూత్‌ల పరిధిలో 26,390 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 13 మండలాల పరిధిలో 13 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా 1789 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరూ సోమవారం పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ప్రధాన పార్టీల ప్రచారం

తాము మద్దతు పలుకుతున్న అభ్యర్థుల విజయం కోసం ప్రధాన పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. వారి గెలుపు కోసం ఓటర్లను కలిసి అభ్యర్థించాయి. అభ్యర్థులకు మద్దతు పలుకుతున్న పలు సంఘాలు వారి విజయం కోసం కృషి చేస్తున్నాయి.

పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

పట్టభద్రుల స్థానానికి సంబంధించి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 13 మండలాలు ఉండగా 27 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 13 మండలాల పరిధిలో 13 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

పోలింగ్ సిబ్బంది నియామకం

ఒక్కో పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ అధికారులు, సిబ్బందితో కలిపి ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఆరుగురు చొప్పున 40 పోలింగ్ కేంద్రాల్లో రిజర్వ్‌డ్ అధికారులు, సిబ్బంది కలిపి 270 మందిని నియమించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సీనియర్ అసిస్టెంట్లు, ఏవోలు, గ్రేడ్–1 పంచాయతీ సిబ్బంది, వీఆర్వోలను నియమించారు. వెబ్ కాస్టింగ్‌కు ఐటీ స్టూడెంట్స్‌ను నియమించారు. ఐదుగురు సెక్టార్ ఆఫీసర్లుగా రీజనల్ స్థాయి అధికారులు, రూట్ ఆఫీసర్లుగా రీజనల్ స్థాయి సీనియర్ సిబ్బందిని నియమించారు.

భారీ బందోబస్తు

పోలింగ్ నిర్వహణ కోసం పోలీసులు పెద్ద ఎత్తున బలగాలను బందోబస్తుకు వినియోగిస్తున్నారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, 8 మంది సీఐలు, 40 మంది ఎస్‌ఐలు, 20 మంది ఏఎస్‌ఐలు, 95 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 367 మంది కానిస్టేబుళ్లు, 70 మంది హోంగార్డులు, 90 మంది ఏఆర్ కానిస్టేబుళ్లను నియమించారు. విధుల్లో ఉండే పోలీసులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పిస్తున్నారు.

చీరాల ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్ల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లతో పాటు అత్యవసర పరిస్థితిలో వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య సిబ్బందిని నియమించారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని 40 పోలింగ్ బూత్‌ల పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు పోలీసుల నిఘా పరిధిలో ఉన్నాయి. అసాంఘిక శక్తులు చట్టవ్యతిరేక, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే సహించేది లేదు.

– కె.విజయకృష్ణన్, జిల్లా కలెక్టర్

ఎన్నికల బరిలో అభ్యర్థులు

పట్టభద్రుల స్థానాలకు సంబంధించి మొత్తం 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి మద్దతు పలుకుతుండగా కంచర్ల శ్రీకాంత్‌ను ప్రతిపక్ష టీడీపీ బలపరుస్తోంది. ఎస్.దయాకర్‌రెడ్డికి బీజేపీ మద్దతుగా నిలవగా, ఎం.వెంకటేశ్వరరెడ్డి పీడీఎఫ్ మద్దతుదారుడిగా బరిలో ఉన్నారు. వీరు కాకుండా మరో 18 మంది పట్టభద్రుల స్థానాలకు పోటీ పడుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుంచి 8 మంది అభ్యర్థులు పోటీలో నిలవగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తోంది. రమణారెడ్డికి ప్రతిపక్ష టీడీపీ మద్దతుగా ఉంది. వీరు కాకుండా మరో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

చేనేతపై చర్చకు సిద్ధం

దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర



చీరాల: చేనేతపై చర్చకు తాము సిద్ధం.. నారా లోకేష్ నువ్వు సిద్ధమా అని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర సవాల్ విసిరారు. శనివారం ఆయన తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మదనపల్లిలో చేనేతల సదస్సులో నారా లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేనేతలకు అందించిన పథకాలపై చర్చకు రమ్మని సవాల్ విసిరారని, లోకేష్ సవాల్‌ను స్వీకరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేత రుణమాఫీ కింద రూ.111 కోట్లు అందించామని అవాస్తవాలు మాట్లాడారన్నారని, వాటిని ఖండిస్తున్నామన్నారు. రంగు, రసాయనాలు, నూలు సబ్సిడీ కింద రూ.17 కోట్లు ఇచ్చి రూ.55 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 2014లో చేనేతలకు 30 హామీలు ఇచ్చి ఒక్క శాతం కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రతి ఏటా రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని చెప్పి, ఐదేళ్లలో రూ.500 కోట్లు కేటాయించి అందులో ఖర్చు చేసింది కేవలం రూ.188 కోట్లేనని పేర్కొన్నారు. చేనేతలకు నమ్మక ద్రోహం చేసిన మీ మాటలు నమ్మడానికి చేనేతలు సిద్ధంగా లేరన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఈ నాలుగేళ్లలో నేతన్న నేస్తం ద్వారా రూ.780 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆప్కోకు చెల్లించాల్సిన రూ.103 కోట్ల బకాయిలను కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నారా లోకేష్ చేనేతలపై చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తామన్నారు.

న్యూస్‌రీల్

క్షేమంగా ఇల్లు చేరిన తల్లి




సాక్షి ఎఫెక్ట్

పెదకాకాని: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధురాలు వెనిగండ్ల శివారులోని పొలాల్లో బిక్కు బిక్కుమంటూ గడపడాన్ని 'సాక్షి' గుర్తించి, ఆమె దీనగాథపై 'ఊరి చివర ఓ తల్లి కన్నీరు' శీర్షికన కథనం ప్రచురించింది. అలాగే సమస్యను పోలీసు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లింది. దీనిపై స్పందించిన పెదకాకాని సీఐ బండారు సురేష్‌బాబు శుక్రవారం రాత్రి పోలీసులతో ఆ ప్రాంతానికి చేరుకుని కాలువ గట్టుపై చెట్టుకింద చిమ్మ చీకట్లో నిద్రిస్తున్న ఆ వృద్ధురాలిని తమ వాహనంలోనే తీసుకువెళ్లి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న ఉజ్వల హోంకు తరలించారు. 'సాక్షి' ప్రచురితమైన కథనం చూసిన ఆమె కుమార్తెలు తిరుమలశెట్టి సునీత, లక్ష్మిలు శనివారం పెదకాకాని పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామానికి చెందిన ఆమె మానసిక పరిస్థితి సక్రమంగా లేకపోవడం వలన ఇంటి నుంచి వచ్చిందని, గతంలో కూడా రెండు సార్లు వెళ్లిందని కుమార్తెలు తెలియజేశారు. దీంతో పోలీసులు ఆ తల్లిని కుమార్తెలు సునీత, లక్ష్మిలకు అప్పగించారు. తమ తల్లి జాడ గుర్తించేలా చేసిన 'సాక్షి'కి, వృద్ధురాలిని క్షేమంగా ఇంటికి పంపించిన పెదకాకాని సీఐ బండారు సురేష్‌బాబు, ఎస్‌ఐలు రాంబాబు, పొదర్తి కోటేశ్వరరావులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్పందన కార్యక్రమం వాయిదా

బాపట్ల: ప్రతి సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ బాపట్ల జిల్లాలోని 13 మండలాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి దూర ప్రాంతాల నుంచి ఎవరూ రావద్దని కోరారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 1616 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 56 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 210 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 150 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 20 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 136 క్యూసెక్కులు, కొమ్మమూరు కాలువకు 930 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 539.80 అడుగుల వద్ద ఉంది. ఇది 187.9106 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకు 9,567, ఎడమ కాలువకు 8,986, ఎస్ఎల్‌బీసీకి 2,200, వరద కాలువకు 320 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్ ఫ్లోగా 21,073 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 819.50 అడుగుల వద్ద ఉంది. ఇది 40.4517 టీఎంసీలకు సమానం.

పౌష్టికం.. పటిష్టం

జగనన్న గోరుముద్ద మెనూలో రాగి జావ జోడింపు

- ఈ నెల 21న లాంఛనంగా ప్రారంభం
- ఇకపై వారంలో మూడు రోజులు అందజేత
- విద్యార్థులకు బలవర్థక ఆహారం ఇవ్వడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ కృషి
- ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 3,448 పాఠశాలల్లో 3.63 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి



గుంటూరులోని బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న దృశ్యం (ఫైల్)



రాగిజావ

గుంటూరు ఎడ్యుకేషన్: జగనన్న గోరుముద్ద మెనూలో అధిక పోషక విలువలు కలిగిన మరో పౌష్టికాహారం కొత్తగా చేరుతోంది. విద్యార్థుల కడుపు నింపే ఆహార పదార్థాలకు బదులుగా బలవర్థక ఆహారం అందించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మధ్యాహ్న భోజనం మెనూలో రాగిజావను చేర్చారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు వ్యక్తిగత శ్రద్ధతో ఎండీఎం మెనూను రూపొందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్యాహ్న భోజనంతో పాటు వారంలో మూడు రోజుల పాటు రాగి మాల్ట్ (జావ) ఇచ్చేందుకు నిర్ణయించారు. విద్యపై అధిక శ్రద్ధ చూపుతూ రూ.వేల కోట్లు కేటాయింపులు చేస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు అధిక పోషక విలువలతో పాటు రక్తహీనతను నివారించే రాగిజావను ఇచ్చేందుకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ నెల 21వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీనిని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

పోషక విలువలు మెండుగా..

జగనన్న గోరుముద్దను విద్యార్థుల సంతృప్తే ధ్యేయంగా ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులతో ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంటోంది. పోర్టిఫైడ్ బియ్యం, కోడిగుడ్లు, చిక్కీలు, ఆకుకూరలు, కూరగాయలతో కూడిన బలవర్థక ఆహారాన్ని ప్రతి రోజూ తృప్తిగా ఆరగిస్తున్న విద్యార్థులకు అదనపు శక్తిని, ఉత్సాహాన్ని అందించేందుకు మహత్తరమైన పోషక విలువలు కలిగిన రాగజావ సిద్ధమవుతోంది. బెల్లంతో కలిపి తయారు చేసే రాగిజావలో ఉన్న పోషక విలువలు శరీరానికి శక్తిని, ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు రక్తహీనతను నివారిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

3,448 పాఠశాలల్లో 3.63 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 3,448 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3,63,899 మంది విద్యార్థులు జగనన్న గోరుముద్ద లబ్ధి పొందుతున్నారు. కాగా వీరికి ఈ నెల 21 నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావ పంపిణీ చేయనున్నారు.

బలవర్థకమైన పౌష్టికాహారం

మధ్యాహ్న భోజనంతో పాటు వారంలో మూడు రోజుల పాటు అందించేందుకు నిర్ణయించిన రాగిజావ విద్యార్థులకు బలవర్థకమైన పౌష్టికాహారం కానుంది. రాగిజావను తీసుకోవడం ద్వారా విద్యార్థులకు శారీరకంగా బలంతో పాటు ఉత్సాహంగా ఉంటారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరం.

– పి.శైలజ, డీఈవో, గుంటూరు

ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్లటౌన్: ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఈ నెల 13న జరగనున్న గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 13 మండలాల్లో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. 27 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు, 13 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 40 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. బందోబస్తులో భాగంగా ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, 8 మంది సీఐలు, 40 మంది ఎస్‌ఐలు, 20 మంది ఏఎస్‌ఐలు, 95 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 367 మంది కానిస్టేబుళ్లు, 68 మంది హోంగార్డులు, 98 మంది ఆర్మ్‌డ్ ఫోర్స్ మొత్తం 697 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అధికారులతో పాటు 3 సెక్షన్ల ఏపీఎస్పీ బలగాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను నియమించామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 6 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు జరిగే రోజున 13 స్ట్రైకింగ్ పార్టీలు, 3 స్పెషల్ స్ట్రైకింగ్ పార్టీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని చెప్పారు. అల్లర్లకు పాల్పడితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు గొడవలకు పోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలన్నారు.

ఓటరు ఫొటో గుర్తింపు కార్డు తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

బాపట్ల: శాసన మండలి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే వారంతా భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు ఫొటో గుర్తింపు కార్డు (ఎపిక్)ను వెంట తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిక్ కార్డు లేకుంటే ఎన్నికల కమిషన్ అనుమతించిన ఇతర గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్‌లు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బూత్ సిబ్బందికి చూపించవచ్చన్నారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రైవేట్ పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగులుగా ఉంటే ఆ సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డులు చూపాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అయితే వారికి జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డు, విద్యా సంస్థల్లో ఉద్యోగులుగా ఉంటే సర్వీసు గుర్తింపు కార్డు చూపించవచ్చని పేర్కొన్నారు.

ఓటర్లకు క్యాజువల్ లీవ్ మంజూరు

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉపయోగించుకునే ఓటర్లకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లు వినియోగించుకోవాలని సూచించారు.

జాతీయస్థాయి ఫెస్ట్‌కు బాపట్ల విద్యార్థులు



బెంగళూరులో జరిగే వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులు

బాపట్ల: జాతీయస్థాయిలో బెంగళూరులో జరిగే వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఫెస్ట్‌కు బాపట్ల కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 13వ తేదీ జరిగే ఫెస్ట్‌కు బాపట్ల నుంచి 25 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. బాపట్ల కళాశాల నుంచి జాతీయఫెస్ట్‌కు హాజరుకావటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈమేరకు విద్యార్థులు బాపట్ల కళాశాల ఖ్యాతిని తెలియజేసేవిధంగా వ్యవహరించాలని డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు తెలిపారు.

కుక్క అడ్డు రావడంతో ప్రమాదం

వ్యక్తి మృతి

మార్టూరు: ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డురావడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానిక జాతీయ రహదారిపై రాజుపాలెం సెంటర్లో శనివారం రాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు.. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పక్కన వాటర్ ప్లాంట్ నిర్వహించే పఠాన్ మొహిద్దీన్ (49) చిలకలూరిపేట నుంచి బైక్‌పై మార్టూరు వస్తున్నాడు. రాజుపాలెం సెంటర్ సమీపంలో యలవర్తి కోల్డ్ స్టోరేజ్ ఎదురుగా హఠాత్తుగా అడ్డువచ్చిన కుక్కను తప్పించే ప్రయత్నంలో వాహనం అదుపు తప్పింది. దీంతో మొహిద్దీన్ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది నాగేశ్వరమ్మ ప్రమాద స్థలికి చేరుకుని పరీక్షించేసరికి మొహిద్దీన్ మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ. సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

FREE COACHING

■ 15-35 సం॥ల మధ్య స్త్రీలకు కంప్యూటర్స్, DCA,DTP,టాలీ,సి,జావా,పైథాన్& స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్రీ గా నేర్పించి జాబ్స్ ఇవ్వబడును. బ్రాడీపేట, గుంటూరు. 86390 24439

COACHING

■ షార్ట్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2023. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు 7386551911, 7396755801

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్శిటీ (బిజినెస్ మోడ్) B.A., B.Com., B.Sc., B.ZC, M.A., M.Com., M.Sc., MBA - Hosp. Admn. అడ్మిషన్స్ : శ్రీ సుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA. Ph : 92464 73036, 92904 36591. ప్రాక్టికల్ & ఎగ్జామ్ సెంటర్ : శ్రీ సుగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణా. ఫోన్ : 92928 05501

HOME TUTION

■ NEET Physics నందు 180/180 మార్కులు గ్యారెంటీతో Senior లెక్చరర్లచే విద్యాబోధన Online/Offline సౌకర్యం కలదు. ✆ 9866324681.

REAL ESTATE

■గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్పతరువు, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు, శక్తినగర్, భవానీనగర్, జనచైతన్య, భాష్యం, సొసైటీ, లాం, చలపతి, GPR, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, ప్రైవేట్ వెంచర్స్‌లో ప్లాట్స్ అ/కొ॥ 8555855778

■ గుంటూరుగోరంట్ల,మధురానగర్ 1,అంజలి, కల్పతరువు,టీచర్స్‌కాలనీ,శక్తినగర్,భవానీనగర్,లాం, చలపతి, రాజీవ్ టౌన్‌షిప్స్, GPR, అగతవరప్పాడు, జనచైతన్య ప్లాట్లు అ/కొ॥ 8639001165, 9849473838

■ గుంటూరు ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన 100 చ॥గ॥లు కాలేజ్ వెనుక 133 చ॥గ॥ మరియు C.H పేట టిడ్కో ఇళ్ళు ప్రక్కన 146 చ॥గ॥ ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 7981284993

■గుంటూరు గోరంట్ల లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్టుమెంట్లు, జనచైతన్య GPR ఉడా అప్రూవల్ ప్లాట్లు, మీ ప్లాట్లు తెలియపోయిన అ/కొ. సంప్ర: 9441065439

■హైదరాబాద్ & గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెదకాకాని మొదలగు గ్రామాల లోని ఇళ్ళు, స్థలములు, పొలములు, ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. ✆ 93912 89333

■ గుంటూరు మార్కెట్ సెంటర్ కేవలం 3KM లో ఏటుకూరు పవర్‌సబ్ స్టేషన్ ప్రక్కన తక్షణం ఇళ్ళు నిర్మించుకోవచ్చును. 100%వాస్తు, మా గ్రీన్ సిటీలో గజం కేవలం రూ.8499/-మాత్రమే 9948157898

■ తెనాలి లావణ్య రియల్‌ఎస్టేట్స్ : తెనాలి, జయప్రకాష్ నగర్, ఐతానగర్, గోళీడొంక ప్రాంతాలలో ఇళ్లు, ఇళ్ల స్థలములు, అపార్ట్‌మెంట్‌లో ప్లాట్లు కొనబడును,అమ్మబడును 9849090558

■ విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 6281494079

■ Venture Opening Welcome Everyone సాయిసిరి ఎస్టేట్ Beside తుమ్మలపాలెం, పత్తిపాడు మండలం, ఫోన్ : 98854 76029, 82478 41118

FOR SALE

■ చీరాలలో అకృతిసిల్క్స్ కాంప్లెక్స్ నందు కల షాప్ నెం 39 గ్రౌండ్‌ఫ్లోర్ 15x10 (6,600/- అద్దెవచ్చేది) అమ్మకానికి కలదు. ఆసక్తి కలవారు సం॥ ✆ 83819 48119

FLAT FOR SALE

■ రెడీ టు అక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్‌కి దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft).E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ 2BHK West Face 1140Sft @ 35 Lakhs Anjali Classics, 1st Lane, Rathagiri Nagar, Palakaluru Road, Guntur. Cont: 8095393575, 9849662231

■ GNT Udyogangar, 2nd Line E/F, St-Loors(Floor 1 flat) 3 BHK 2500 sft Full Deluxe Flats Lift Car Parking KASU BROTHERS. Con:9704655630

■ బృందావన్ గార్డెన్స్ 7వ లైను (విజేత ప్రక్కన) మయూర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ నందు గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 3 BHK (2000 Sft) లగ్జరీఫ్లాట్ అమ్మకం. సంప్ర: 9493445666

■ తెనాలి, సాలిపేట టెలిఫోన్ exchange ప్రక్కరోడ్డులో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున ఇండివిడ్యువల్ 3 BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ (1529 Sft) మరియు Swaraj థియేటర్ వెనుక జోగయ్య వీధిలో 2 ఈస్ట్ ఫేస్ ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK (1841) ఫ్లాట్స్ అమ్మకం ✆ 90525 55999, 92485 31132

■ వశిష్ఠ నివాస్ : ఇన్నర్ రింగ్ రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్ తో 2BHK ఫుల్ ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50L కే అమ్మబడును. ఫోన్ : 9848110543, 7093809070

■ 3BHK Flat for Sale @ Sri Sai Sannidhi Near Kaza Toll Gate Mangalagiri Opp to Nagarjuna University. Ph: 9491062255.

■ 3BHK, East Face, 1260sft, 49 L, Pattabhi Puram - 2nd lane , Guntur for sale - 9866285503

స్థలం అమ్మకం

కంకిపాడు దగ్గర, చలివేంద్రపాలెం సెంటర్లో, హైవే ఫేసింగ్‌తో 170 x 480 ఉత్తరముఖం కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి.

8465086666

■ గుంటూరు చుట్టుగుంట, విజయకృష్ణ రెసిడెన్సీ నందు ప్లాటు నెంబర్ 105 అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆9849258640

HOUSE FOR SALE

■ 100 గజాల ఉత్తరం ఫేసింగ్ ఫుల్‌ఫినిష్డ్ 2 BHK, G+1 కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. సాయికృష్ణనగర్, 2వ లైను, IPD కాలనీ, గుంటూరు. 9110368407

■ యడ్లపాడు మండలం, జగ్గాపురం గ్రామము లోని 283 చ॥గ॥ల స్థలము అందుగల RCC దాబా ఇల్లు ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్: 7396221503

■ 2 అంతస్తుల్లో ఇల్లు, వెంగళాయ పాలెం, నల్లపాడులో 2BHK (1 వంటగది) అమ్మబడును. 116 గజాలు (bform) నం. 8790027524

LAND FOR SALE

■ మద్దూర్ గ్రామం, పాములపాడు మండలం, కర్నూలు జిల్లాలో నీటి పారుదల గల వ్యవసాయ భూమి 20.5 ఎకరాలు అమ్మకానికి కలదు. సంప్ర : 82175 81518

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు వగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు RTC బస్టాండ్ వద్ద అశ్విని ఆసుపత్రి ఎదురుగా రెండు ప్లాట్లు (340 చ॥గ॥& 250చ॥గ॥) మరియు నల్లపాడు గొర్రెలమండి సమీపంలో రెండుప్లాట్లు (ఒక్కొక్కటి 186 చ॥గ॥ అమ్మకానికి కలవు ✆9849115045, 9493391954

■ మార్టూరు-జొన్నతాళి X రోడ్డు Reg. No.2559/2022, 263.3గ॥ (5.5సెంట్లు) సెంటు 1 లక్ష 50 వేలు, హైవే నుండి 5వ ప్లాటు, తారు రోడ్డు ✆9182376819

■ విద్యానగర్ 1వలైను భాష్యం స్కూల్ ప్రక్కన హైవ్యాబ్యాంక్ లేఅవుట్ కాలనీలో 300 గ॥ పడమర ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (నో/బ్రోకర్స్) 9848148728

■ గుంటూరు లిమిట్స్‌కి దగ్గరలో నారాకోడూరు వెళ్ళె రోడ్ ప్రక్కనే 24 గం॥ రవాణా సౌకర్యం వెంచర్, 33 అ. తారురోడ్డు, చ.గజం రూ. 8500/- మాత్రమే. 83175 28192

■ గుంటూరు జిల్లా, తాడికొండ గ్రామము లోని MRO ఆఫీస్ దగ్గర 3557.4 చ॥గ॥ల స్థలము SBI ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్. 6303031167

■ గుంటూరు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో అభినందనరోడ్ దగ్గరలో 504 చ॥గ॥ స్థలం అమ్మబడును. సంప్ర: 9052365959

■ బాపట్ల GBCరోడ్ ప్రక్కన మూర్తిపగఢెఅమకోని కమలనగర్‌లో 200చగ॥లు గల ప్లాట్ పడమర ఫేసింగ్ ల్యాండ్ కన్వర్షన్ అయిన ప్లాట్అమ్మకమునకు కలదు ✆9182749783

■ అద్దంకి-ముండ్లమూరు రెసిడెన్షియల్ జోన్ కాండిల్ ప్లానిటేషన్, 22 సెంట్లు 8.8L వ్యాల్యుయేషన్ రేటు 12సం॥ తరువాత రూ.1,05,60,000 /- ఐది ల్యాండ్ రేటు. సంప్ర॥ 8341183101

■ గుంటూరు ఆర్టీసీ కాలనీ గాంధీ నగర్ మెయిన్ రోడ్డు ఇళ్ల మధ్యలో 90 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. వెడల్పు 20 పొడవు 40 సంప్ర॥ 9985103036

■విజయవాడ మాచవరం SRR కాలేజి దగ్గర ఏలూరు రోడ్డులో 65 చ॥గ॥ పడమర ఫేస్ స్థలం అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం. ఫోన్: 9849977702.

TOLET

■ గుంటూరు, రామన్నపేట, కొరిటపాడు మెయిన్ రోడ్డుకు దగ్గరలో 45 చదరపు అడుగుల షాపు అద్దెకు కలదు. సెల్: 9291373207

TOLET COMMERCIAL

■ గుంటూరు, అమరావతిరోడ్ ఐడీస్ ఇస్టిట్యూట్ వెనుక 200గజాలు స్థలం కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. ఇండియన్ బ్యాంక్ క్రింద ఉన్న షాపు 600Sq.Yds అద్దెకు కలదు. మెడికల్స్‌కు అనుకూలం ✆9949082998

■ గుంటూరు, బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్, కోస్టల్ బ్యాంక్ పైన 2వ ఫ్లోర్ 2200 అ॥ కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ఫోన్ : 98490 94439

SERVICES

BUSINESS OFFER

■ Large Scale FDI Funds Hits from 10Cr & Above @ Reasonable ROI. Against Property/ Industries/ Business/ Projects/ Educational Groups. Ph: 9733522923

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్: 8978672824, 9848131213

వధువు కావలెను

■ Mala, 27 సం॥ H - 5'9" Fair, Bank Asst.Manager వరుడుకు తగిన వధువు కావలెను. జాబ్ లేని వధువుకు ప్రాధాన్యత. నో/బ్రోకర్స్ ✆9493656612, 8332925939

VAASTU

■ గౌరు తిరుపతిరెడ్డి గౌరువాస్తు M.మునియ్య వాస్తు విజ్ఞానశాస్త్ర. పూర్తివాస్తు కొరకు సంప్రదించండి. ఆంధ్ర/ తెలంగాణా ఎక్కడికైనా రాగలము. 100% గ్యారంటీ. సంప్ర: 9640964570, 9177034145

WANTED

■ గుంటూరు సిటీలో 8గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అ:10th ఆపైన, వ:25-45సం॥, జీ:268రో॥,11059,PF-3042, ESI-507 ✆7731864444, 7780438897

■ రిటర్న్‌గిఫ్ట్, జ్యూట్‌బ్యాగ్స్ చేయుటకు లేడీ వర్కర్స్, హోల్‌సేల్ ప్రమోటర్స్, రీసెల్లర్స్, మార్కెటింగ్ టీం కావలెను. వెలగపూడి ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు ✆9705451537

■ Wanted Bench sales recruiters. Qul:Any degree, good communication skills, MS-Office, Computer knowledge. Night shift ✆8886868189, david@teamworkitsolutions.com

■ గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన P.R.O's (మార్కెటింగ్), టెలీకాలర్స్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. ✆ 8374979893

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు మేనేజర్‌గా పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి మాత్రమే. జీతం 12000/- ✆ 7794946666

■ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు Ward Staff (Boys) Receptionist (Boys) మరియు ఆయాలు కావలెను. సంప్ర: 88855 90905

■ ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు వార్డ్‌బాయ్స్ మరియు సెక్యూరిటీ గార్డ్ (కార్ డ్రైవింగ్ వచ్చినవారు) కావలెను. జీతం॥ 14k-15k ✆ 8297528440, 8309062183

■ Unmarried లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అ: MS-Office. సంప్ర: భాను మేడమ్, బుచ్చయ్య తోట, 2వలైను (నెహ్రూనగర్) గుంటూరు-1. T:10:30 AM to 7PM జీతం 10వేలు. 7569134943.

■ కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సుగల మగవారిని చూసుకోవలెను. ఏ బాదరాబంది లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. మంచిజీతం, భోజనం, వసతి కల్పించబడును. వివరములకు: 90102 98252 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

■ వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్ గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. భార్యాభర్తలకు ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భగత్‌సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట, గుంటూరు. సం:9398281363, 9618955448

■ నర్సులు (ANM, GNM) రిసెప్షనిస్ట్ కావలెను. గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు నర్సులు, రిసెప్షనిస్ట్ కావలెను. సం: 9398281363, 9618955448

■ Wanted Fresh & Exp.(M/F) with Inter, BA, ITI, Dip, B.Tech for Technological Company Cont: 7893907554, send Resume to gopalitechap@gmail.com

■ Wanted Video Graphers with Experience in Vidio Shooting. Salary upto: 14000/- PM. Place of work Guntur. Master Minds. Contact: 89784 80430

■ AGM / RM / BM కావలెను. P.G., బిజినెస్, అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, రికవరీ డిపార్ట్‌మెంట్స్‌లో 10సం॥ అనుభవం. రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■ గుంటూరు వౌడవరంలో, బోయపాలెంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం 9848091341

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కావలెను. శాలరీ: 30000+ TA + DA బైక్ కంపల్సరీ. సంప్ర: 9963784919, 9347934770

■ గుంటూరు సిటీలోని ప్రముఖ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16-45సం॥లు పురుషులు/స్త్రీలు కావలెను. జీతం: 12000 వరకు. ఫ్రీ ట్రైనింగ్ ✆9440353099

■ Wanted Girls aged 18-24 years to work as sales persons in a jewellery showroom. Lalapet, fruit market, Guntur ✆9700311201

■ గుంటూరు ప్రముఖ ఇంటీరియర్స్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. మూన్ ఆర్ట్ ఇంటీరియర్స్, ఫోన్: 9966347789, 9440670595

■ కనుమూరి హాస్పిటల్స్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్, గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం గల స్టాఫ్ నర్సులు (GNM/B.Sc) ఓ.పి. స్టాఫ్, రిసెప్షనిస్ట్, ఓ.పి. ఫ్లోర్ సూపర్‌వైజర్, వార్డ్ బాయ్స్, డైటీషియన్ కావలెను. ✆ 9962462441

■ గుంటూరు టౌన్‌లోని ప్రముఖ ల్యాబ్ నందు వర్క్ చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్, శాంపిల్ కలెక్షన్ బాయ్స్ కావలెను. సంప్ర॥ ✆9052456104

■ గుంటూరు సిటీలో ఇంట్లోనే ఉండి పనిచేయుటకు ఏ బాదరబందీలు లేని 40 సం॥లు లోపు మహిళా పనిమనిషి కావలెను. జీతం: 7000/- సంప్ర: 98482 48229

■ గుంటూరులోని ప్రముఖ టూవీలర్ షైనాన్షియల్ కంపెనీ నందు వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul : డిగ్రీ. Age: 25సం॥లోపు. సంప్ర॥ ✆8978855399

■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవం బట్టి మంచిజీతం. సంప్రదించండి. 8639636655

■ Wanted Service Technicians, Office Executives, Office boy for Ashok Leyland Service Dealer Contact: 8499017199, 9346004721

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి వయస్సు 20-50, 10th పాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టనక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్రదించండి. 6304981588

■ Wanted D-Pharmacy, B-Pharmacist, 8H Shift and experience Lady computer operator, ANM, GNM Nursing staff Cont ✆8498999939, 9848992600

■ ఆయిల్ కంపెనీ నందు ఫుల్ టైం వర్క్ చేయుటకు GST, IT రిటర్న్స్ నందు అనుభవం కలిగిన అకౌంటెంట్ మరియు షాప్‌లో వర్క్ చేయుటకు 10th క్లాస్ చదివిన వారు మరియు ముఠా వాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. సెల్: 8142842888, 8712348578

■ ఏజెంట్లు స్త్రీ/పు కావలెను. కమిషన్ + జీతం 7500 మన ఇంటికి కావలసిన నిత్యవసర కిరాణా మనకి తెలిసిన మిత్రులకి మన రిలేషన్స్‌కి చెప్పి ఆర్డర్ బుక్ చేస్తే డెలివరి ఫ్రీ. 9898836669

■ గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్ నందు M/F ANM, GNM నర్సింగ్‌స్టాఫ్, లేడి రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ చేయుటకు యువకులు & ఆయాలు కావలెను. 9963287870

■ Wanted NUR, LKG and UKG Mother Teachers,. 1 to 5th All Subject Teachers Sumedha High School, Guntur-4. Cell: 94408 84154

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతారీజెన్సీ నందు పనిచేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను, బ్యాంకెట్ వెయిటర్స్, రెస్టారెంట్ వెయిటర్స్ (నాన్‌వెజ్) రూమ్ సర్వీస్ వెయిటర్స్, రుబ్బింగ్ మాస్టర్స్, ఆల్‌రౌండర్ మాస్టర్స్, సౌత్ ఇండియన్ మాస్టర్స్ (వెజ్) మరియు హౌస్‌కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. సంప్ర॥ హోటల్ గీతా రీజెన్సీ, 4/1, అరండల్‌పేట, గుంటూరు. 98663 19730

■ రిసెప్షనిస్టులు కావలెను. AP & TS స్కూల్స్, కాలేజెస్ వద్ద ట్రైనింగ్ పొంది స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా పనిచేయుటకు ఆసక్తి గల యువతీ/యువకులు సంప్ర: 99923 93959 గుంటూరు

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15000 నుండి 20,000 వరకు జీతం,మరిన్ని వివరాలకై 9063132743

■ Swiggy (స్విగ్గి)లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ అర్జెంటుగా కావలెను. Earn 25k జాయినింగ్ బోనస్-3000, రిజాయినింగ్ బోనస్- 3000, (బైక్ తప్పనిసరి) గుంటూరు ✆8885556846

■ పల్నాడు జిల్లాలోని ప్రతి మండలము నుండి మార్కెటింగ్ రంగంలో వర్క్ చేయుటకు ఆసక్తి గల స్త్రీ/ పురుషులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వబడును ✆8143108727

■ 16 వారాలలో మీ జీవితాన్ని మార్చే గొప్ప అవకాశం, Training, System support, planing 42సం॥అనుభవం గల సంస్థ ఒక నిర్ణయం మీ జీవితాన్ని మార్చేస్తుంది ✆7730046280

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ లక్ష్మీపురం మెయిన్‌రోడ్, పాత చైతన్య కాలేజ్ ఎదురు, సంప్రదాయ పిండివంటలు స్వీట్‌షాప్ నందు పిండివంటలు చేయుటకు అనుభవం గలవారు కావలెను. సేల్స్‌గర్ల్స్ కావలెను. 98665 15695

■ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, సూపర్‌వైజర్ అర్హతలు వయస్సు : 30-45సం॥ ఇంటర్/డిగ్రీ, ఎత్తు.05.06పైన రిటైర్డ్‌ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత, గార్డ్ అర్హతలు॥వయస్సు23-45సం॥ 10, ఎత్తు, 05.05 పైన, లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఉదయం 11గం॥ నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావనగార్డెన్స్, ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన గుంటూరు. 7095125556, 0863-2351838

■ ఏటుకూరు బైపాస్ లాల్‌పురం మరియు తక్కెళ్లపాడువారు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ-12గం॥లు వయస్సు 50సం॥లోపు జీతం॥ 10వేలు. 6302252058

■ గుంటూరు జియో మార్ట్ నందు అన్ని షిఫ్టులలో వర్క్ చేయుటకు పికర్స్, ప్యాకర్స్, లోడర్స్, అన్లోడర్స్ కావలెను. 35సం॥లోపువారు స్త్రీ/పురుషులు ✆9704666113, 9110343564

■ నిరుద్యోగులకు శుభవార్త గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పని చేయుటకు 10thపాస్, 30 సం॥పై వయస్సు వారు కావలెను. 9490706437

■ జయలక్ష్మి హోండా టు వీలర్ షోరూం గుంటూరు మరియు బాపట్ల నందు పనిచేయుటకు ఫ్లోర్ సూపర్‌వైజర్స్, సర్వీస్ అడ్వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. 9814455555

■ సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, వార్డ్ బాయ్స్ కావలెను. సంప్ర॥ వాసవి కాంప్లెక్స్ పక్కన, సిటీ మార్కెట్, షాప్ నెంబర్ 30, 1వ ఫ్లోర్. సెల్॥ 9704727202, 9959597529

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ కావలెను. శాలరీ 10,000/- సంప్ర॥ అరండల్‌పేట, 14/1, గుంటూరు. 8550695955

■ తెనాలి మునిసిపల్ లిమిట్స్‌కు ఆనుకొని, తెనాలి నుండి జగ్గడిగుంటపాలెం వెళ్ళు డొంక రోడ్డులోని జండా చెట్టు ముందు, గౌడ కాలనీ, చినరావూరు తోట మసీదు దగ్గర, సెంట్రల్ సిలబస్ స్కూల్ (గవర్నమెంట్ ఐ.టి.ఐ) దగ్గర్లో డోర్ నెం.3-235 గల ఈశాన్య దిక్కున 0.3సెంట్ల స్థల విస్తీర్ణంలో 100 % వాస్తుతో మూడు అంతస్తుల భవనము మొత్తముగా గాని లేక అంతస్తుల వారీగా విడివిడిగా గాని అమ్మకం/అద్దెకు కలదు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 7702843183, 9492170758

■గుంటూరులో నూతనంగా ప్రారంభిస్తున్న "Gaga Pizza" షాపునందు Part / Full Time, M/F కావలెను. జీతం : 7K ✆ : 90007 27899, 76708 76080

■ సంపన్నుల ఇళ్ళలో మంచాన వున్న వృద్ధులను, పేషంట్లను వారి ఇంటి వద్దనే బాధ్యతగా చూసుకొనుటకి ఆయాలు, కేర్ టేకర్స్ M/F VJA కి కావలెను. Sal 14-20K, వసతి భోజనం. 9160835559, 7815835561

■ ప్రముఖ విద్యాసంస్థ (మంగళగిరి)నందు లేడీ టెలీకాలర్స్, JL's, (బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 9948851101, 8309649068.

■ గుంటూరు, పేరేచర్ల సమీపంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 Hrs 13,000/- ✆ 95020 64738

■ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ యువతి,యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 7660823079

■ మా సంస్థ నందు పనిచేయుటకు రియల్‌ఎస్టేట్ నందు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. అ॥డిగ్రీ టైపింగ్+కంప్యూటర్ అనుభవం గలవారు మాత్రమే ✆9885453012

■ గొప్ప సదవకాశం: రియల్‌ఎస్టేట్ సంస్థలో GM, మార్కెటింగ్ మేనేజర్‌గా చేయుటకు ఇంటర్/ డిగ్రీ అర్హత గలవారు కావలెను. మంచి ప్యాకేజీ ఇవ్వబడును. 9618889848

■ ప్రముఖ ఫుడ్ ప్రొడక్ట్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ కంపెనీ నందు పనిచేయుటకు డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, హెల్పర్స్ కావలెను. 8142499939, 8142099909

■ హైదరాబాద్‌లోని రెస్టారెంటుకు ఆంధ్రా భోజనం మరియు టిఫిన్స్ చేయుటకు వంటవారు కావలెను. వసతి, భోజనం, ESI+PF కలదు. మహిళలకు ప్రాధాన్యత. వంటచూసి జీతం నిర్ణయించబడును. ✆ 99662 45677

■ Required Site Accountant (3y.Exp.), Store Keeper (3y.Exp.) with Construction Field Experience for C.N.R.Infratech, Tirupati, 7386252227, Mail Id: cnrinfratech18@gmail.com

■ శ్రీ గౌతమి విద్యాసంస్థలు - దర్శి నందు పనిచేయుటకు ప్రిన్సిపాల్ మరియు కెమెరామెన్ వెంటనే కావలెను. అనుభవంబట్టి మంచిజీతం కలదు. నం॥ ✆ 70322 85130, 98853 06573

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573833520, 9059833520

■ శ్రీ కృష్ణా ఓల్డేజ్ హోమ్‌కేర్ Hydలో పెద్ద వారికి, పేషెంట్లకు సేవచేయుటకు బెడ్‌కేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కావలెను. జీ: 16000/- రూం+ మీల్స్ ఫ్రీ. (ఏజెంట్ కమీషన్ కలదు). సంప్ర: 9000448989

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, లేడీసూపర్‌వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph : 9391036931 / 9246585901

■ టీటీ కంపెనీ, టీటీలు అమ్ముటకు మంచి వాక్చాతుర్యం కలిగిన, సేల్స్ రంగం నందు అనుభవంగల సేల్స్ మెన్ గుంటూరు పట్టణ & పరిసర ప్రాంతాల్లో అమ్ముటకు కావలెను. జీతం: 10,000. ఫోన్ 7013621199

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 16K-18K విజయవాడ. Ph: 9640528899/ 9640648899

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేయాలి

బాపట్ల: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని పట్టణంలోని కూడలి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కర్లపాలెం ఎంపీపీ వై.వనజ కోరారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. అనంతరం డాక్టరు బి.ఆర్.అంబేడ్కర్ పాదాలకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముప్పిరి రాజశేఖర్‌బాబు, తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

ఐలు ప్రధాన కార్యదర్శి చలసాని

చీరాల రూరల్: న్యాయవాదులు సమన్వయంతో పనిచేసి మంచిపేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో శనివారం స్థానిక ఐఏఎల్ చీరాల యూనిట్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఐఏఎల్ సమావేశం నిర్వహించారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా చలసాని పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి న్యాయవాదిని ఐఏఎల్‌లో సభ్యులుగా చేర్చాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, జాతీయ నాయకులు బూదరాజు శశి కిరణ్, ఎంపీ చలపతిరావు, వరవది భాను ప్రకాష్, గౌరవ రమేష్ బాబు, మేరుగ రవి కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షలో వైష్ణవి ప్రథమం

బాపట్ల అర్బన్: ఎడ్యుకేషనల్ ఈపిఫని సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రతిభా పరీక్షలో నగరం మండలం ఉల్లిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని వైష్ణవికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. శనివారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్, ప్రాంతీయ విద్యా సంచాలకులు వి.ఎస్.సుబ్బారావు చేతుల మీదుగా రూ.8వేలు నగదు పురస్కారాన్ని, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని వైష్ణవిని, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, డీఈఓ రామారావు అభినందించారు. ఉప విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి దేవస్థానము

వడ్లమూడి (క్వారి) గ్రామము, చేబ్రోలు మండలము, గుంటూరు జిల్లా.

e-Procurement Tender

RC No.CEO/1295/2022-25 Dt: 25-01-2023

దేవాలయ పునర్నిర్మాణము పనికి గాను e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఐట్లు : కార్యనిర్వాహణాధికారి

పంజాబ్ నేషనల్ బ్యాంక్

...విశ్వాసానికి మరోపేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, # 27-33-40, 1వ అంతస్తు, గూడవల్లి వారి వీధి, సిమెంట్ రోడ్డు క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్ : 0866-2571633, 2571631 ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్, గుంటూరు (019500) యొక్క అధీకృత అధికారిగా [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూల్‌తో [illegible] సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ తేది.30.12.2022 నాటికి (ఖాతా నెం.019500870001 1695, 019500IL00000668, 019500IB00010267 & 019500IB00010258)కు రూ. 4,46,26,980.87 పై. (అక్షరాల నాలుగు కోట్ల నలభై ఆరు లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + 31.12.2022 నుండి వడ్డీ, ఛార్జీలు, ఇతర ఖర్చులు ఈ నోటీసు స్వీకరించిన తేది నాటి నుండి 60 దినములలోగా [illegible] **ఋణగ్రహీత :** మెస్సర్స్ శ్రీ చంద్ర శేఖర్ ట్రేడర్స్, ప్రొప్రైటర్ : శ్రీ గుంటుపల్లి ఆంజనేయులు, యూనిట్ చిరునామా : డి.నెం.4-19-13/2, [illegible] రోడ్, [illegible] 1వ లైను, గుంటూరు-522006. వారికి కోరుతూ తేది.31.12.2022న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

[illegible]

స్థిరాస్తి వివరములు

1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]

ప్రదేశం: విజయవాడ తేది : 07-03-2023

సం/- అధీకృత అధికారి పంజాబ్ నేషనల్ బ్యాంక్

Union Bank of India — పట్టాభిపురం బ్రాంచి

డోరు నెం.3-29/60ఎ, 2వ లైను, కృష్ణా నగర్, గుంటూరు - 522006. ఫోన్ : 0863-2231469 e-mail: ubin0804258@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible] "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచి, గుంటూరు వారిచే ఇ-వేలం ద్వారా ది.12-04-2023న [illegible]

1) ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ [illegible] శివరామకృష్ణ ప్రసాద్, తండ్రి : పురుషోత్తమరావు, ఫ్లాట్ నెం.401, సుఫల హోమ్స్, 4వ లైను, విజయపురి కాలనీ, జెకెసి కాలేజి రోడ్, గుంటూరు-522006, 2) సహ ఋణగ్రహీత : శ్రీమతి గాయత్రీ, భర్త : శివరామకృష్ణ ప్రసాద్, ఫ్లాట్ నెం.401, సుఫల హోమ్స్, 4వ లైను, విజయపురి కాలనీ, జెకెసి కాలేజి రోడ్, గుంటూరు-522006.

బకాయి మొత్తం : ది.28-02-2023 నాటికి రూ.30,85,232.92 పైలు [illegible]

స్థిరాస్తి వివరములు : గుంటూరు జిల్లా, కొరిటిపాడు [illegible] డి.నెం.62బి నందు ఎ.4.21 సెంట్ల విస్తీర్ణము [illegible] మొత్తం 1016 చ॥గ॥ల విస్తీర్ణములో 694.60 చ॥గ॥ల [illegible] 21.33 మీ॥, దక్షిణం : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు -21.33 మీ॥ [illegible] 49.72 చ॥మీ॥ల విస్తీర్ణము [illegible] ఫ్లాట్ నెం.401 [illegible]

రిజర్వుధర : రూ.76,00,000/-	ధరావత్తు సొమ్ము : రూ.7,60,000/-	బిడ్ పెంపుదల : రూ.70,000/-

2) ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ [illegible] డోరు నెం.13-1-86, 13వ వార్డు, మాచర్ల-522426, [illegible] 1-79/1, [illegible] నెం.13-1-86, 13వ వార్డు, మాచర్ల-522426.

బకాయి మొత్తం : ది.06-03-2023 నాటికి రూ.1,49,12,148.70 పైలు [illegible]

స్థిరాస్తి వివరములు : 1) (మాచర్ల యస్ఆర్ఓ [illegible] ది.12-06-2001 [illegible] 242.00 చ॥గ॥లు + 484.92 చ॥గ॥లు [illegible]

రిజర్వుధర : రూ.2,01,00,000/-	ధరావత్తు సొమ్ము : రూ.20,10,000/-	బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

2) (మాచర్ల యస్ఆర్ఓ లో ది.18-01-2013 [illegible] ది.16-01-2013 [illegible] 242.00 చ॥గ॥లు (112.75 చ॥గ॥లు + 129.25 చ॥గ॥లు) [illegible]

రిజర్వుధర : రూ.1,96,00,000/-	ధరావత్తు సొమ్ము : రూ.19,60,000/-	బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరముల కొరకు www.unionbankofindia.co.in ను చూడగలరు.

[illegible]

ప్రదేశం : గుంటూరు, తేది : 12-03-2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచి, గుంటూరు.